ఈనాడు
తూర్పుగోదావరి
మంగళవారం 13 ఆగస్టు 2019 16 పేజీలు

## విద్యాశాఖ మంత్రి పర్యటన 14కి వాయిదా

కాకినాడ (మసీదు సెంటర్), న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యా శాఖ మంత్రి డా. ఆదిమూలపు సురేష్ ఈ నెల 13న కాకినాడలోని జేఎన్‌టీయూకు రావాల్సిన ప్పటికీ, ఆ పర్యటన 14వ తేదీకి వాయిదా పడిందని ఉపకులపతి ఎం. రామలింగ రాజు తెలిపారు. ఆయన బుధవారం వచ్చిన తరువాత వసతి గృహాల్లోని మొదటి, రెండవ అంతస్తులను, ఇన్నోవేషన్ రీసెర్చ్ సెంటర్‌లోని ల్యాబ్‌ను, కాలేజీ ఎగ్జామినేషన్ సెక్షన్‌లోని రెండో అంతస్తును ప్రారంభిస్తారన్నారు. అనంతరం అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు.